DVR & Dr. HS
MIC College of Technology
AUTONOMOUS
(Approved by AICTE & Permanently Affiliated to JNTUK, Kakinada)
Kanchikacherla - 521180, NTR Dist., A.P., India
Phones : 08678 - 273535 / 94914 57799 / 73826 16824
E mail: office@mictech.ac.in, Website: www.mictech.edu.in

Accredited by NAAC With Grade A+
ISO 9001:2015 Certified Institute

# ప్రెస్ నోట్

తేది: 06.02.2026

## మిక్ కళాశాలలో వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం

కంచికచర్ల, స్థానిక మిక్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం మరియు సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (CITD) ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్ తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, యువతలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, వ్యాపార అవకాశాలు మరియు స్టార్ట్-అప్ కల్చర్‌పై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. డి. వెంకట శివారెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (CITD) ప్రతినిధులు శివన్నారాయణ, రవీందర్ మరియు చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, స్టార్ట్-అప్ అవకాశాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. యువతలో టెక్నాలజీ ఆధారిత వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డి. పాండురంగ రావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎమ్. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, మెకానికల్ విభాగాధిపతి డా. డి. వెంకట శివారెడ్డి, సిఐటిడి కోఆర్డినేటర్ అనుమోలు నాగ పవన్ కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

DVR & Dr. HS MIC COLLEGE OF TECHNOLOGY
Kanchikacherla
Pin:521180
Ph:273535

06/02/2026
(డా. టి. వంశీ కిరణ్)
ప్రిన్సిపాల్
Principal
DVR & Dr. HS MIC College of Technology
Kanchikacherla, NTR District

**Contact:**
A Naga Pavan Kumar
9949086696



